aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610




నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
శనివారం
09-05-2026 సంపుటి : 01 సంచిక : 48 పేజీలు : 08 వెల : ₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com

# వణికిస్తున్న..హంతా!



## కరోనాను మించిన ముప్పు

- ఈ వైరస్ సోకితే మరణమే
- క్రూయిజ్ షిప్ ప్రయాణికులకు సోకిన మందులేని మహమ్మారి
- ఎలుక ద్వారా అతి వేగంగా వ్యాప్తి
- భారత్ కు ప్రమాదం లేదన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ

ప్రస్తుతం ప్రపంచ దేశాలను హంతా వైరస్ వణికిస్తోంది. ఒక డచ్ క్రూయిజ్ షిప్ లో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు ఈ వైరస్ బారిన పడి మరణించడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ క్రూయిజ్ లో 23 దేశాలకు చెందిన దాదాపు 150 మంది ప్రయాణికులు ఉండటంతో ఈ వైరస్ అంతర్జాతీయంగా విస్తరించే అవకాశం ఉందా అనే చర్చ మొదలైంది. మరి ఈ హంతా వైరస్ అంటే ఏమిటి? దీని వల్ల భారతదేశానికి ఏవైనా ముప్పు పొంచి ఉందా? అనే విషయాలను వివరంగా తెలుసుకుందాం.

న్యూ ఢిల్లీ,

3



## దశాబ్దాలుగా భయం
# గుప్పిట్లో బెంగాల్

- మహనీయుల కలలు సాకారం చేస్తాం
- గో అక్రమ రవాణాకు కళ్లెం వేస్తాం
- చొరబాటు దారులను పూర్తిగా తరిమికొడతాం
- సరిహద్దుల్లో గట్టి నిఘా పెట్టి దేశాన్ని రక్షిస్తాం
- కక్షసాధింపు రాజకీయాలకు బిజెపి దూరం
- బిజెపి లెజిస్లేచర్ పార్టీ భేటీలో అమిత్ షా స్పష్టీకరణ

కోల్‌కతా - మే 08 ( మహాప్రభ )
సోనార్ బంగ్లా కలల సాకారానికి కొత్త ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలను ఓడిస్తూ తీర్పునిచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బెంగాల్ ఎన్నికల్లో పలు బెదిరింపుల, హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని, తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే చొరబాటుదారులు, గోవుల అక్రమరవాణాకు పూర్తిగా కళ్లెం వేస్తామని స్పష్టం చేశారు.

-మిగతా 3 లో

## కొడంగల్‌కు
# కృష్ణా నీళ్లు

### నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా

లగచర్లకు మహర్దశ పట్టనుందని, త్వరలో ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కృష్ణా నదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్-చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు.కొడంగల్ లో 110 కోట్లతో చేపట్టే శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు శుక్రవారం భూమిపూజ చేశారు. పట్టణంలో 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. లగచర్లను ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తామని సీఎం స్పష్టం చేశారు.

- ఎడ్యుకేషనల్ హబ్‌గా లగచర్లను మారుస్తాం..
- వికారాబాద్ - కృష్ణా రైల్వే పనులు త్వరలో ప్రారంభం
- కొడంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి..
  వేంకటేశ్వర స్వామి దేవాలయానికి శంకుస్థాపన
- 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ..
- అభివృద్ధిలో అందరూ కలిసిరావాలన్న ముఖ్యమంత్రి

3





## కొడంగల్‌పైనే కాదు..రాష్ట్రంపై
# శ్రద్ధ పెట్టాలి

- బిఆర్ఎస్ ప్రాజెక్టులతో డబ్బులు వృథా చేసింది
- ఎక్కడా కాల్వలు నిర్మించి నీళ్లు పారించలేదు
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు

హైదరాబాద్, - మే 08 ( మహాప్రభ )
రిజర్వాయర్ల పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా ఖర్చు చేసినా రైతులకు పూర్తిస్థాయిలో నీళ ఇవ్వలేకపోయారని టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. రిజర్వాయర్లు నిర్మించడం మాత్రమే సరిపోదని, నీళ్లు పొలాల వరకు చేరాలంటే కాలువలు కూడా నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా రైతులకు ఆశించిన ప్రయోజనం కలగలేదని విమర్శించారు. టీఆర్ఎస్ నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు

-మిగతా 3 లో



## రాష్ట్రంలో దారుణంగా
# క్షీణించిన శాంతిభద్రతలు

- నరగంలో వరుస హత్యలు ఆందోళనకరం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, - మే 08 ( మహాప్రభ )
రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే మళ్లించడం వల్లనే, ప్రజల రక్షణ, భద్రత గాలిలో కలిసిపోయిందని విమర్శించారు.

-మిగతా 3 లో

# పలు కులాలకు కొత్త పేర్లు

- సామాజిక సంస్కరణకు శ్రీకారం
- తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు
- 'డొమ్మర' ఇకపై 'గడ వంశీయ'గా..
- 'పిచ్చకుంట్ల' ఇకపై 'వంశ రాజ్'గా గుర్తింపు
- గౌరవప్రద నామాలతో పాత కులాలు

3



## చైనాలో ఇద్దరు మాజీ రక్షణ
# మంత్రులకు మరణశిక్ష



3



## మూసీ తొలిదశ పనులకు
# 7,055 కోట్లు

- తొలిదశలో హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్
- తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశం
- ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా నిధులు
- కేబినేట్ సబ్‌కమిటీ భేటీలో నిర్ణయం

హైదరాబాద్, - మే 08 ( మహాప్రభ )
మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టును మొత్తం 55 కిలోమీటర్ల మేర 5 దశల్లో అభివృద్ధి చేపట్టనున్నారు. ఫేజ్-1కు 7,055 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధుల కోసం సాంకేతిక, ఆర్థిక చర్చలు పూర్తి అయ్యాయి. ప్రజా భవన్‌లో మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.మూసీ

-మిగతా 3 లో



## బెంగాల్ రాజకీయాల్లో
# బిజెపి శకం

- రాష్ట్ర సిఎంగా సువేందు అధికారి
- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
- నేడు సిఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- ప్రధాని మోడీ, అమిత్ షా, తదితర దిగ్గజాల హాజరు

కోల్‌కతా, - మే 08 ( మహాప్రభ )
పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత

-మిగతా 3 లో

## తమిళనాడు
# ఉత్కంఠకు తెర

### నేడు సిఎంగా విజయ్ ప్రమాణం

- మద్దతుల లేఖలతో గవర్నర్‌తో మరోమారు భేటీ
- ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌కు గవర్నర్ అనుమతి
- 11 గంటలకు నెహ్రూ స్టేడియంలో ప్రమాణ కార్యక్రమం
- కాంగ్రెస్, లెఫ్ట్ తదితర పార్టీల మద్దతు లేఖలు సమర్పణ
- టివికె కూటమి బలం 120కి చేరిక..మద్దతుపై అనేక మెలికలు



చెన్నై, - మే 08 ( మహాప్రభ )
తమిళనాట ఉత్కంఠకు తెరపడింది. టివికె అధినేత విజయ్ నేడు సిఎంగా ప్రమాణం చేయబోతున్నారు. వివిధ పార్టీల మద్దతు లేఖలు గవర్నర్‌కు సమర్పించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. తమిళనాడులో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన విజయ్ సారథ్యంలోని టీవీకే తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్‌ను విజయ్ రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయంత్రం కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖను

-మిగతా 3 లో

# చైనాలో ఇద్దరు మాజీ రక్షణ మంత్రులకు మరణశిక్ష



**బీజింగ్:- మే 08 ( మహాప్రభ )**
చైనా రక్షణ మంత్రులుగా చేసిన ఇద్దరికీ భారీ శిక్ష వేసింది కోర్టు. గతంలో రక్షణ మంత్రులుగా చేసిన వి ఫెంగీ, లీ షాంగ్‌పు.. మరణశిక్ష విధించింది. అయితే రెండేళ్ల సమయంలో ఎటువంటి అపరాధానికి పాల్పడకుంటే, వారికి జీవితకాల శిక్ష వర్తించనున్నది. అవినీతి కేసులో మిలిటరీ కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. ఇద్దరు మంత్రులు గతంలో లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లీ షాంగ్‌పూ లంచాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ 2014 నుంచి అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. సీనియర్ మిలిటరీ, పొలిటికల్ అఫీషియల్స్‌ను ఆయన టార్గెట్ చేస్తున్నారు. ఆ ఆపరేషన్‌లో భాగంగా అనేక మంది హై ర్యాంక్ ఆఫీసర్లు, మిలిటరీ నేతల్ని కోల్పోవాల్సి వచ్చింది. ఈ ఏడాది జనవరిలో చైనా మిలిటరీ నాయకత్వంలో భారీ మార్పులు జరిగాయి. గతంలో 11 మంది సభ్యులతో శక్తివంతంగా ఉన్న సెంట్రల్ మిలిటరీ కమీషన్‌లో ఇప్పుడు సంఖ్య తగ్గినట్లు తెలుస్తోంది. అవినీతి వ్యతిరేక ప్రచారంతో జిన్‌పింగ్ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరిగింది. అయితే దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌తో లీ షాంగ్‌పూ , వి ఫెంగీ మధ్య ఏవైనా బేధాలు ఉన్నాయో లేదో తెలియదు.

# ఢిల్లీ, హర్యానాల్లో ఉగ్రదాడులకు ఐఎస్ఐ కుట్ర..

### భగ్నం చేసిన పోలీసులు




**న్యూఢిల్లీ - మే 08 ( మహాప్రభ )**
దేశ రాజధాని ఢిల్లీ, హర్యానా ల్లో భారీ ఉగ్రదాడుల కు పాల్పడేందుకు పాకిస్థాన్ కు చెందిన ఐఎస్ఐ కుట్ర పన్నింది. తన లక్ష్యాల జాబితాలో ఢిల్లీ-సోనిపట్ (ఱవశ్రీష్ట్రఱ-ూశీఅఱజూథ్) హైవేపై పాపులర్ దాబా, హర్యానాలోని మిలిటరీ క్యాంప్, ఢిల్లీలోని ఓ ప్రముఖ ఆలయం ఉన్నట్లు తెలిసింది. షహజాద్ భట్ మాడ్యూల్‌తో సంబంధం ఉన్న ఆపరేటివ్‌ల ద్వారా ఈ దాడులు జరిపేందుకు ప్లాన్ చేసింది. ఇప్పటికే ఈ గ్యాంగ్‌లో 9 మంది అరెస్టయ్యారు. ఢిల్లీ పోలీసు విభాగంలోని స్పెషల్‌సెల్ అధికారులు వీరిని విచారించగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి.నిందితుల్లో ఒకరు ఢిల్లీలోని ఒక ప్రముఖ ఆలయం వద్ద రెక్కీ నిర్వహించారని, అక్కడి ఫొటోలను సోషల్‌మీడియా వేదికల ద్వారా పాక్‌కు చెందిన హ్యాండ్లర్లకు పంపినట్లు గుర్తించారు. ఆలయం వద్ద మోహరించిన సిబ్బంది లక్ష్యంగా కాల్పులు జరిపి, భయాందోళనలు సృష్టించాలని ప్రణాళిక రచించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# నాసిక్ టీసీఎస్ కేసులో నిదా ఖాన్ అరెస్టు



**ముంబై - మే 08 ( మహాప్రభ )**
నాసిక్‌లోని టీసీఎస్ యూనిట్‌లో మతమార్పిడులు, వేధింపులు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆ కేసులో సస్పెండ్ అయిన టీసీఎస్ ఉద్యోగి, ప్రధాన నిందితురాలు నిదా ఖాన్ ను పోలీసులు పట్టుకున్నారు. గత 25 రోజుల నుంచి ఆమె పరారీలో ఉన్నది. ఛత్రపతి శాంభాజీ నగర్‌లో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అత్యాచార నిందితులకు అండగా నిదా ఖాన్ ఉన్నట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. ఉద్యోగులు ఫిర్యాదులు ఇవ్వకుండా ఆమె అడ్డుకునేదని తేలింది. దీంతో పాటు మతమార్పిడులను కూడా ఆమె ఎంకరేజ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.నాసిక్‌లోని టీసీఎస్ బీపీవో యూనిట్‌లో ఈ ఘటనలు జరిగాయి. నిందితురాలు నిదా ఖాన్‌ను పట్టుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు తీవ్ర నిఘా పెట్టారు. అయితే ముందస్తు బెయిల్ మంజూరీ చేయాలని నాసిక్ కోర్టుకు నిదా ఖాన్ అభ్యర్థన పెట్టుకున్నది. కానీ ఆ బెయిల్ అభ్యర్థనను తిరస్కరించారు. డిజిటల్ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు ఉన్న కారణంగా.. కస్టడీ విచారణ అవసరమని ప్రాసిక్యూషన్ కోర్టులో పేర్కొన్నది. నాసిక్ పోలీసు కమీషనర్ ఆదేశాల ప్రకారం సిట్ బృందం ఈ కేసులో విచారణ కొనసాగిస్తున్నది. ఇస్లాం మతం స్వీకరించేలా నిదా ఖాన్ ప్రోత్సహించిందని, హిజాబ్, బుర్కా ధరించేలా బాధితులను మానసికంగా బ్లాక్మెయిల్ చేసిందని ఆరోపణలు ఉన్నాయి.

# లోయలో భారీ కెంపు ...!



**మయన్మార్ - మే 08 ( మహాప్రభ )**
మయన్మార్ లో భారీ కెంపు లభ్యమైంది. మాండలే నగరంలోని మొగాక్ ప్రాంతంలో 11 వేల క్యారెట్ల (2.2 కేజీలు) బరువున్న కెంపును గుర్తించినట్లు ఆ దేశ అధికారులు వెల్లడించారు. ఇలా లభ్యమవడం అరుదైన విషయమని చెప్పారు. కాగా మయన్మార్‌లోని మొగాక్ ప్రాంతానికి కెంపుల లోయ అనే పేరు కూడా ఉన్నది. ఆ లోయలో గతంలో కూడా రూబీలు లభ్యమయ్యాయి. 1990లో 496 క్యారెట్లు, 1996లో 21,450 క్యారెట్లు, 2022లో 2,789 క్యారెట్ల బరువున్న రూబీలు ఆ లోయలో లభించాయి. 1996లో దొరికిన రూబీ కంటే ప్రస్తుతం లభ్యమైన రూబీ విలువ ఎక్కువగా ఉండొచ్చని తెలుస్తోంది. అయితే ఆ విలువ ఎంత ఉండొచ్చనేది మాత్రం అధికారులు వెల్లడించలేదు. 2015లో జరిగిన ఒక వేలంలో 25.59 క్యారెట్ల మయన్మార్ రూబీ 30.33 మిలియన్ల డాలర్లు (రూ.286 కోట్లు) పలికింది.

# ఇరాన్‌తో అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధం ఎఫెక్ట్..

## చమురు కంపెనీలకు రూ.30 వేల కోట్ల నష్టం

**న్యూఢిల్లీ - మే 08 ( మహాప్రభ )**
ఇరాన్‌తో అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరుగుతున్నాయి. అయినా దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు యథాతథంగా ఉన్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ముడి చమురు ధర ఒక దశలో యాభై శాతం పెరిగింది. కానీ మన వద్ద చమురు కంపెనీలు ధరలను స్థిరంగా కొనసాగించాయి. దాంతో చమురు కంపెనీలకు రూ.30 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.ఫిబ్రవరి 28న ఇరాన్ యుద్ధం ప్రారంభం కావడానికి ముందు ఒక బ్యారెల్



ముడి చమురు ధర 70 డాలర్ల వద్ద ఉండగా.. ప్రస్తుతం 100 డాలర్లకుపైగా పలుకుతోంది. ఒక దశలో 144 డాలర్లకు కూడా చేరుకుంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఇంధన సరఫరాను నిరంతరాయంగా కొనసాగించాయి. అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ, దేశీయ చమురరంగ సంస్థలు పెంచకపోవడంతో ఈ మూడు కంపెనీలు రూ.30 వేల కోట్ల నష్టాన్ని చవిచూశాయి. కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్‌పై లీటర్‌కు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించింది. దాంతో నష్టాలు రూ.62,500 కోట్ల నుంచి రూ.30 వేల కోట్లకు తగ్గాయి. అంతర్జాతీయంగా పెరిగిన ముడి చమురు ధరకు అదనంగా మరికొన్ని ఖర్చులను భరించాల్సి వచ్చింది. రవాణా నౌకలను దారి మళ్లించడం, బీమా ప్రీమియాలు పెరగడం వంటి ఖర్చులు జత కలిశాయి.

# రోడ్డుపై 3 బ్యాగుల్లో రూ.2.83 కోట్లు ... పోలీసులకు మైండ్ బ్లాక్ ..!




**మధ్యప్రదేశ్ ,- మే 08 ( మహాప్రభ )**
ఇండోర్ జిల్లాలోని సాన్వేర్-ఉజ్జయిని రహదారిపై శుక్రవారం ఉదయం 3 అనుమానాస్పద బ్యాగులు లభ్యమయ్యాయి. స్థానిక రైతు ఖుట్టా చౌరస్తా సమీపంలోని ఓ చెట్టు కింద మూడు బ్యాగులను చూసి పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు .... బ్యాగులను తెరిచి చూడగా, అందులో వందలాది రూ.500 నోట్ల కట్టలు కనిపించాయి. ప్రాథమిక అంచనా ప్రకారం .... ఆ మొత్తం దాదాపు రూ.2.83 కోట్లు ఉంటుందని భావించారు. అయితే, ఆ కట్టలను నిశితంగా పరిశీలించిన పోలీసులు విస్తుపోయారు. ఆ కట్టల్లో కేవలం పైన, కింద మాత్రమే అసలు నోట్లు ఉండగా, మధ్యలో కేవలం రంగు కాగితాలు, నకిలీ నోట్లు ఉన్నాయి. మొత్తం 566 నోట్ల కట్టల్లో కేవలం 84 నోట్లు మాత్రమే అసలైనవని అసలుగా పోలీసులు నిర్ధారించారు. ఎవరైనా పెద్ద ఎత్తున మోసానికి పాల్పడటానికి, ఎవరినైనా తప్పుదోవ పట్టించడానికి ఈ ప్లాన్ చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఎవరైనా ఈ బ్యాగులను చూసి అవి నిజమైన నగదు అని నమ్మేలా పక్కా ప్లాన్ సిద్ధం చేశారని అదనపు ఎస్పీ రూపేష్ కుమార్ ద్వివేది తెలిపారు. ఈ మేరకు నిందితులను పట్టుకునేందుకు హైవేపై ఉన్న సీసీ టీవీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఆ బ్యాగులను అక్కడ ఎవరు వదిలి వెళ్లారు.. వారి ఉద్దేశం ఏంటి ? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.


# అసెంబ్లీని గవర్నర్ రద్దు చేసినా.. సీఎంగానే మమతా బెనర్జీ ఎక్స్ ప్రొఫైల్




**కోల్‌కతా: - మే 08 ( మహాప్రభ )**
పశ్చిమ బెంగాల్ శాసనసభను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి గురువారం రద్దు చేశారు. దీని అర్థం తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ(మీఱఎఙఱ దీఱఅవతీయవవ) ఇకపై ముఖ్యమంత్రి కాదు. తాజా ఎన్నికల్లో ఆమె ఎక్కడా విజయం సాధించ లేదు కాబట్టి కనీసం ఆమె ఎమ్మెల్యే కూడా కాదు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 172లోని 2వ క్లాజ్ ప్రకారం శాసనసభ రద్దును మే 7వ తేదీ నుంచి అమలు చేసినట్లు గవర్నర్ ఒక ప్రకటనలో తెలిపారు. బెంగాల్ సర్కారును రద్దు చేసినా.. మమతా బెనర్జీ మాత్రం తన సోషల్ మీడియా అకౌంట్‌లో ముఖ్యమంత్రి టైటిల్ పెట్టుకున్నారు.సీఎం పదవికి రాజీనామా చేసేది లేదని ఇటీవల దీదీ భీష్మించిన విషయం తెలిసిందే. మమతా బెనర్జీ అఫిషియల్ ఎక్స్ అకౌంట్ ప్రొఫైల్‌లో ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ ఫౌండర్ చైర్‌పర్సన్, హానరబుల్ చీఫ్ మినిస్టర్, వెస్ట్ బెంగాల్ అని ఇంకా రాసి ఉన్నది. ఈవీఎంల ట్యాంపరింగ్, ఓట్ల లూటీ ద్వారా బీజేపీ ఈ ఎన్నికల్లో అక్రమంగా, అనైతికంగా గెలిచిందని, తనకు న్యాయం జరిగే వరకు పదవి నుంచి దిగనంటూ మమతా బెనర్జీ భీష్మించుకుని కూర్చోవడంతో గవర్నర్ ఆ రాష్ట్ర శాసనసభను రద్దు చేశారు.

# హంటా వైరస్ సోకిన క్రూయిజ్‌లో ఇద్దరు భారతీయులు

**లండన్: - మే 08 ( మహాప్రభ )**
అట్లాంటిక్ మహాసముద్రంపై ప్రయాణిస్తున్న విలాసవంతమైన క్రూయిజ్‌లో ముగ్గురు వ్యక్తులు హంటా వైరస్ తో మరణించిన విషయం తెలిసిందే. అయితే డచ్ వెసల్ ఎంవీ హొండియస్ క్రూయిజ్ సిబ్బందిలో ఇద్దరు భారతీయులు కూడా ఉన్నట్లు తెలిసింది. ఆ నౌకలో మరో అయిదురు వ్యక్తులకు హంటావైరస్ సోకినట్లు తెలిసింది. ఓసియన్‌వైడ్ ఎక్స్‌పడీషన్ ఆ నౌకను ఆపరేట్ చేస్తున్నది. ఏప్రిల్ ఒకటో తేదీన అర్జెంటీనాలోని హుషుహియా నుంచి ఆ నౌక బయలుదేరింది. స్పెయిన్‌లోని కెనార ఐలాండ్‌లో మే 10వ తేదీ వరకు చేరుకోవాల్సి ఉంది. ఆ లగ్జరీ నౌకలో 150 మంది ప్రయాణికులు ఉన్నారు. 28 దేశాలకు చెందిన సిబ్బంది కూడా ఉన్నట్లు తెలిసింది.




కానీ హంటావైరస్ సోకడం వల్ల ఏప్రిల్ 24వ తేదీన ఆ నౌకను సెయింట్ హెలినా దీవిలో నిలిపివేశారు.క్రూయిజ్‌లో హంటా వైరస్ సోకిన అంశంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పందించింది. అనుమానిత 8 కేసుల్లో అయిదుగురికి వైరస్ కన్ఫర్మ్ అయినట్లు పేర్కొన్నది. కోవిడ్ లాంటి పరిస్థితులు ఇప్పుడు ఏమీ లేవని డబ్ల్యూహెచ్‌వో ఎపిడమాలజిస్ట్ మారియా వాన్ కేర్కోవ్ తెలిపారు. ఇది కోవిడ్ కాదు, ఇన్‌ఫ్లూయాంజా కాదు, ఇది చాలా భిన్నంగా వ్యాప్తి చెందుతుందని వాన్ కేర్కోవ్ చెప్పారు.క్రూయిజ్‌లో ఉన్న ప్రతి ఒక్కర్నీ మాస్క్ ధరించాలని చెప్పినట్లు వెల్లడించారు. సాధారణంగా ఎలుకల వల్ల హంటా వైరస్ వ్యాప్తి చెందుతుంది. కానీ మనుషుల ద్వారా ఆ వ్యాధి వ్యాప్తి అవుతున్నట్లు తొలిసారి నిర్ధారణ అయినట్లు డబ్ల్యూహెచ్‌వో అభిప్రాయపడుతున్నది.

# టీవీకేకు బయటి నుంచే మద్దతిస్తాం మంత్రివర్గంలో చేరం..

### స్పష్టంచేసిన వామపక్షాలు

**న్యూఢిల్లీ - మే 08 ( మహాప్రభ )**
ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఆ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మద్దతు ఇచ్చేందుకు వామపక్ష పార్టీలు ముందుకు వచ్చాయి. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు



సహకరిస్తామే తప్ప, కేబినెట్‌లో చేరి మంత్రి పదవులు చేపట్టబోమని స్పష్టంచేశాయి.టీవీకే పార్టీకి బయటి నుంచే మద్దతు ఇస్తామని ఉద్ఘాటించాయి. రాష్ట్రంలో మతవాద శక్తులు పాగా వేయకుండా అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే టీవీకేకు మద్దతు ఇస్తున్నట్లు వామపక్షాలు ప్రకటించాయి. దేశవ్యాప్తంగా మతతత్వానికి వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని, అందులో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. అదే సమయంలో తమ చిరకాల మిత్రపక్షమైన డీఎంకేతో బంధం కొనసాగుతుందని వామపక్షాలు స్పష్టంచేశాయి. ప్రజా సమస్యలు, రాష్ట్ర ప్రయోజనాల కోసం డీఎంకేతో కలిసి పనిచేస్తామని తెలిపాయి.

## రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన శాంతిభద్రతలు

మొదటి తరువాయి

శాంతిభద్రతల క్షీణతపై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురైన వార్త రావడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. అంతేకాకుండా, నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందని, ఇది సామాన్య పౌరుల్లో పెరుగుతున్న అభద్రతా భావానికి అద్దం పడుతోందని స్పష్టం చేశారు. నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ మీడియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటోందని ఆరోపించారు. 'పోలీస్ వ్యవస్థను రాజకీయ కక్షసాధింపు చర్యలకు వాడుకోవడం వల్లనే శాంతిభద్రతలు కుప్పకూలాయని' స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు భారీగా పెరిగినట్లు తాజా ఎన్‌సీఆర్‌బీ నివేదికలు చెబుతున్నాయని, ఇది ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ గుర్తుచేశారు.

## కొడంగల్‌పైనే కాదు..రాష్ట్రంపై శ్రద్ధ పెట్టాలి

మొదటి తరువాయి

చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆ ప్రాంతానికి తగిన న్యాయం జరగలేదని ఆరోపించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్‌కు 12 సీట్లు ఇచ్చినా అభివృద్ధి పనులు కనిపించలేదని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ప్రకటించాలని ప్రధాని మోదీని డిమాండ్ చేశారు. అలాగే జనగణనలో కులగణన నిర్వహించాలని, రాష్ట్రం పంపిన బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరారు. కృష్ణా నది తెలంగాణలో ప్రవహిస్తున్నప్పటికీ ఆ నీళ్లు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ అభివృద్ధిపైనే కాకుండా రాష్ట్రం మొత్తం అభివృద్ధి బాధ్యత తీసుకోవాలని అన్నారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకే తెలంగాణ రక్షణ సేన ఏర్పడిందని పేర్కొన్న కవిత.. త్వరలో మరో నీటి ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఆ ఉద్యమానికి లక్ష్మీదేవిపల్లి వేదిక కావడం గర్వంగా ఉందని చెప్పారు. ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## పలు కులాలకు కొత్త పేర్లు

**-సామాజిక సంస్కరణకు శ్రీకారం**
**-తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు**
**-'దొమ్మర' ఇకపై 'గడ వంశీయ'గా..**
**-'పిచ్చకుంట్ల' ఇకపై 'వంశ రాజ్'గా గుర్తింపు**
**-గౌరవప్రద నామాలతో పాత కులాలు**

**హైదరాబాద్,**




తెలంగాణలోని వెనుకబడిన తరగతుల (బీసీ) చిరకాల వాంఛను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలకమైన సామాజిక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. బీసీ కమిషన్ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించిన రాష్ట్ర కేబినెట్, జాబితాలోని కొన్ని కులాల పేర్లను మారుస్తూ మరికొన్నింటికి గౌరవప్రదమైన పర్యాయ పదాలను జోడిస్తూ ఆమోద ముద్ర వేసింది. ముఖ్యంగా సమాజంలో పిలిచేందుకు అసౌకర్యంగా లేదా కించపరిచే విధంగా ఉన్న పదాలను రికార్డుల నుంచి తొలగించి, ఆయా వర్గాల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా కొత్త పేర్లను ఖరారు చేసింది. ఈ మార్పులు తక్షణమే రాష్ట్ర గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారిక రికార్డుల్లో అమల్లోకి రానున్నాయి.

**విప్లవాత్మక మార్పులు**

బీసీ గ్రూప్-ఎ విభాగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా వరుస సంఖ్య 7లో ఉన్న 'దొమ్మర' అనే పదాన్ని తొలగించి, దాని స్థానంలో 'గడ వంశీయ' అనే పేరును ఖరారు చేసింది. అలాగే వరుస సంఖ్య 18లో ఉన్న 'పిచ్చకుంట్ల' అనే పదాన్ని మారుస్తూ, ఇకపై వారిని 'వంశ రాజ్'గా వ్యవహరించాలని నిర్ణయించింది. వీటితో పాటు బుడబుక్కల కులానికి 'శివ క్షత్రియ' అనే పదాన్ని, వీరభద్రియ కులానికి వారి కోరిక మేరకు 'వీరముష్టి, నెట్టి కోటల' అనే పదాలను పర్యాయపదాలుగా జోడించింది. వన్నార్ అనే పదాన్ని తొలగించి, దాని స్థానంలో 'ధోబీ' అనే పదాన్ని చేర్చడం ద్వారా రజక, చాకలి వర్గాలకు మరింత స్పష్టమైన గుర్తింపును కల్పించింది. అదేవిధంగా బీసీ గ్రూప్-డి విభాగంలో కూడా ప్రభుత్వం సామాజిక స్పృహతో పలు మార్పులు చేసింది. ముఖ్యంగా ఎప్పటి నుంచో వివాదాస్పదంగా ఉన్న 'శూద్ర కులం' అనే పదాన్ని రికార్డుల నుంచి పూర్తిగా తొలగించి, ఆ స్థానంలో 'తమ్మలి (బ్రాహ్మణేతర)'గా పేరు మార్చింది. దీనివల్ల ఆ వర్గానికి ఒక స్పష్టమైన సామాజిక గుర్తింపు లభిస్తుంది. అలాగే వరుస సంఖ్య 5లో ఉన్న 'మేర', 'చిప్పోలు' కులాలకు 'మేరు' అనే పదాన్ని అదనంగా చేర్చింది. ఈ మార్పుల వల్ల విద్యార్థులు, ఉద్యోగార్థులు తమ కుల ధ్రువీకరణ పత్రాల్లో గౌరవప్రదమైన పేర్లను పొందే అవకాశం ఉంటుంది, ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందిస్తుందని బీసీ కమిషన్ అభిప్రాయపడింది.

## బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

మొదటి తరువాయి

బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమాచారం.తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006-09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయీ (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయీ మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది.

## చైనాలో ఇద్దరు మాజీ రక్షణ మంత్రులకు మరణశిక్ష

బీజింగ్



చైనా రక్షణ మంత్రులు గా చేసిన ఇద్దరికీ భారీ శిక్ష వేసింది కోర్టు. గతంలో రక్షణ మంత్రులుగా చేసిన వి ఫెంగీ, లీ షాంగ్‌ఫు.. మరణశిక్ష విధించింది. అయితే రెండేళ్ల సమయంలో ఎటువంటి అపరాధానికి పాల్పడకుంటే, వారికి జీవితకాల శిక్ష వర్తించనున్నది. అవినీతి కేసులో మిలిటరీ కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. ఇద్దరు మంత్రులు గతంలో లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లీ షాంగ్‌ఫూ లంచాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ 2014 నుంచి అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. సీనియర్ మిలిటరీ, పొలిటికల్ అఫీషియల్స్‌ను ఆయన టార్గెట్ చేస్తున్నారు. ఆ ఆపరేషన్‌లో భాగంగా అనేక మంది హై ర్యాంక్ ఆఫీసర్లు, మిలిటరీ నేతల్ని కోల్పోవాల్సి వచ్చింది. ఈ ఏడాది జనవరిలో చైనా మిలిటరీ నాయకత్వంలో భారీ మార్పులు జరిగాయి.

# వణికిస్తున్న..హంతా!

మొదటి తరువాయి


**న్యూఢిల్లీ,**

దచ్ క్రూయిజ్ షిప్ లో ఏం జరిగింది?

ప్రస్తుతం వార్తల్లో నిలిచిన డచ్ క్రూయిజ్ షిప్ లో మొత్తం 23 దేశాలకు చెందిన 149 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ షిప్ బ్రెజిల్, అంగోలా, స్పెయిన్ వంటి దేశాల తీరాల మీదుగా ప్రయాణించింది. ఈ ప్రయాణ సమయంలో ముగ్గురు వ్యక్తులు హంతా వైరస్ లక్షణాలతో మరణించడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. మిగిలిన ప్రయాణికులకు కూడా వైరస్ సోకి ఉండవచ్చునే అనుమానంతో పర్యవేక్షణ పెంచారు. దక్షిణ అమెరికాలో ఆండీస్ వైరస్ అనే హంతా వైరస్ జాతి మనిషి నుంచి మనిషికి వ్యాపిస్తుండటం మరింత భయాందోళన కలిగిస్తోంది.

హంతా వైరస్ అంటే

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. హంతా వైరస్ అనేది హంటా విరిడే కుటుంబానికి చెందిన వైరస్ ల సమూహం. ఇది ప్రధానంగా ఎలుకలు, చిట్టెలుకల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వైరస్ సోకిన ఎలుకల మూత్రం, లాలాజలం లేదా మలంతో మనుషులకు ప్రత్యక్ష సంబంధం ఏర్పడినప్పుడు ఈ ఇన్ఫెక్షన్ సోకుతుంది. హంతా వైరస్ నేరుగా మనిషి ఊపిరితిత్తులు, గుండెపై ప్రభావం చూపిస్తుంది. అందుకే దీనిని అత్యంత ప్రమాదకరమైన వైరస్ లలో ఒకటిగా




పరిగణిస్తారు.

వైరస్ లక్షణాలు?

హంతా వైరస్ శరీరంలోకి ప్రవేశించిన ఒకటి నుండి ఎనిమిది వారాల తర్వాత లక్షణాలు బయటపడతాయి. ప్రారంభంలో ఇది సాధారణ జ్వరంలాగే అనిపిస్తుంది.

ప్రధాన లక్షణాలు ఇవే..

- తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు (ముఖ్యంగా నడుము, తొడలు, వీపు భాగంలో).
-వికారం, వాంతులు, కడుపు నొప్పి.
-వ్యాధి తీవ్రత పెరిగితే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం.

భారతదేశానికి ప్రమాదం ఉందా?

ఈ వైరస్ పట్ల భారతీయులు ప్రస్తుతానికి భయపడాల్సిన పని లేదని నిపుణులు చెబుతున్నారు. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది, ఆ క్రూయిజ్ షిప్ ప్రయాణించిన మార్గానికి భారతదేశానికి ఎటువంటి సంబంధం లేదు. ఆ 23 దేశాలు కూడా మనకు చాలా దూరంగా ఉన్నాయి. రెండవది, ఆసియా ఖండంలో కనిపించే హంతా వైరస్ రకాలు మనిషి నుంచి మనిషికి వ్యాపించవు. కేవలం ఎలుకల ద్వారా మాత్రమే చాలా అరుదుగా సోకుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా సామాన్య ప్రజలకు దీనివల్ల పెద్ద ముప్పు లేదని స్పష్టం చేసింది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు: వైరస్ ముప్పు తక్కువగా ఉన్నప్పటికీ, పరిశుభ్రత పాటించడం అవసరం. మీ ఇల్లు లేదా పరిసరాల్లో ఎలుకలు లేకుండా చూసుకోవాలి. ఎలుకల విసర్జితాలు ఉన్న చోట శుభ్రం చేసేటప్పుడు మాస్క్, గ్లౌజులు ధరించడం ఉత్తమం. నిల్వ ఉన్న ఆహార పదార్థాలపై ఎలుకలు వాలకుండా జాగ్రత్త పడాలి. ఏవైనా అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

# దశాబ్దాలుగా భయం గుప్పిట్లో బెంగాల్

మొదటి తరువాయి

పశ్చిమబెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారిని కేంద్రం హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు ప్రకటించారు. 'కాబోయే సీఎం'గా సువేందును అభివర్ణించారు. 'సోనార్ బంగ్లా లక్ష్య సాధన దిశగా పనిచేయడం, బెంగాల్ ప్రజల అంచనాలను నిలబెట్టడం మన బీజేపీ కార్యకర్తలందరి బాధ్యత అన్నారు. కవిగురు రవీంద్రనాథ్ ఠాగూర్ కలలు గన్న భయంలేని, ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించే బెంగాల్ వైపు నేడు మన ప్రయాణం సాగుతోంది' అని అమిత్‌షా అన్నారు. బెంగాల్ లెజిస్లేటివ్ పార్టీ నేత ఎన్నిక పక్రియను పర్యవేక్షించేందుకు కేంద్ర పరిశీలకుడిగా అమిత్‌షా శుక్రవారంనాడు హాజరయ్యారు. ఈ సమావేశంలో సువేందు పేరు ప్రతిపాదనకు రాగా, కొత్తగా ఎంపికైన ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో సువేందు అధికారిని బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ నేతగా అమిత్‌షా ప్రకటించారు. ఈనెల 9వ తేదీన కోల్‌కతాలోని బ్రిగేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమంలో బీజేపీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయనుంది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... కమ్యూనిస్ట్ పాలన నుంచి బెంగాల్‌లో భయం, హింసాత్మక వాతావరణం ఉందని, ఇది ఆ తర్వాత తీవ్రంగా మారిందని అమిత్ షా ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో బెంగాల్ ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని అన్నారు. ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా 'సోనార్ బంగ్లా' లక్ష్యంతో ముందుకు సాగుతామని చెప్పారు. బెంగాల్ భయం రహిత సమాజం దిశగా వెళుతుందని అన్నారు. గత 5 దశాబ్దాలుగా బెంగాల్ శాంతిభద్రతలు, ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ పరంగా తీవ్రమైన ప్రతికూల రాజకీయాలను చూసిందని.. బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఇప్పుడు బీజేపీ బాధ్యత అని అన్నారు. బెంగాల్ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేస్తూ, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, శ్రీ అరబిందో, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి వారు కోరుకున్న బెంగాల్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తామని అన్నారు. ఈ విజయం చాలా ముఖ్యమైందని, 1950లో ప్రారంభమైన సైద్ధాంతిక ప్రయాణం నేడు బెంగాల్‌కు చేరుకుందని, శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మస్థలంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరుతుండటం ఒక చారిత్రక ఘట్టమని చెప్పారు. 2014లో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం ఇప్పుడు గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు చేరిందని ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకు బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయని చెప్పారు. ఈ విజయం కోసం 321 మంది బీజేపీ కార్యకర్తలు తమ ప్రాణాలను కోల్పోయారని, ఈ విజయం సులభంగా రాలేదని అమిత్ షా వెల్లడివంచారు. త్రిపుర, అస్సాం, బెంగాల్‌లలో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడటంతో సరిహద్దు భద్రతను మరింత పెరుగుతుందని, అక్రమ రవాణా, చొరబాట్లను కఠినంగా అణిచివేస్తామని ఆయన చెప్పారు. దేశవ్యాప్తంగా చొరబాటుదారుల్ని గుర్తించి వారిని తరిమివేసి, చొరబాటురహిత దేశంగా మారుస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. మమతా బెనర్జీని ఆమె సొంత ఇంటిలో భవానీపూర్‌లో ఓడించి శక్తివంతమైన సందేశాన్ని పంపినట్లు అమిత్ షా చెప్పారు. ఈ విజయంతో బీజేపీపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హింస, కక్షపూరిత రాజకీయాలకు తావు ఉండకూడదని కార్యకర్తల్ని కోరారు. ఉదయం కోల్‌కతా చేరుకున్న అమిత్ షా ప్రఖ్యాత దక్షిణేశ్వర్ కాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సేవల పాల్గొన్నారు.

# కొడంగల్‌కు కృష్ణా నీళ్లు

**కొడంగల్,**

దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని



నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణ జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు సీఎం పదవి దక్కిందన్నారు. కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.కృష్ణ- వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 20 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యాహబ్‌గా మార్చుతున్నామని సీఎం ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన పెట్టాలని.. అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కొడంగల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు

# తమిళనాడు ఉత్కంఠకు తెర

మొదటి తరువాయి

ఆయనకు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించారు. మరోవైపు కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. శనివారం ఉదయం 11 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. మే 4న అసెంబ్లీ ఫలితాలు వెలువడిన అనంతరం గవర్నర్‌ను విజయ్ కలవడం ఇది మూడోసారి. విజయ్ రెండు చోట్ల గెలవడంతో టీవీకేకు 107 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉంది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరమైంది. ఐదుగురు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ టీవీకేకు మద్దతు ఇవ్వడంతో ఆ బలం 112కు చేరింది. ఈ క్రమంలో ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ, సీపీఎం సైతం బేషరుతుగా టీవీకేకు మద్దతివ్వాలని నిర్ణయం తీసుకున్నాయి. దీంతో మెజారిటీ అవసరమైన 118 మంది సభ్యుల బలం టీవీకే సంపాదించగలిగింది. దీనికితోడు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్న ఐయూఎంఎల్ కూడా టీవీకేకు మద్దతు ప్రకటించింది. దీంతో టీవీకేకు మద్దతిస్తున్న ఎమ్మెల్యేల బలం 120కి చేరుకుంది. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం కొలువుదీరడానికి అడుగులు పడుతున్నా.. మిత్రపక్షాల షరతులు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. అటు కాంగ్రెస్, ఇటు వామపక్షాలు వీసీకే తమ మద్దతుకు సంబంధించి కీలక ప్రకటనలు చేశాయి. విజయ్ ప్రభుత్వంలో భాగస్వామ్యంపై వామపక్షాలు తమ వైఖరిని స్పష్టం చేశాయి. టీవీకే ప్రభుత్వానికి తాము కేవలం బయటి నుంచే మద్దతు ఇస్తామని.. కేబినెట్‌లో చేరే ఉద్దేశం లేదని లెఫ్ట్ పార్టీలు ప్రకటించాయి. ప్రస్తుత రాజకీయ అనిశ్చితిని తొలగించి, ఒక సెక్యులర్ ప్రభుత్వం ఏర్పాటు కావాలన్న ఉద్దేశంతోనే విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఇక, టీవీకేకు ముందుగానే మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. విజయ్‌కు ఒక కీలకమైన షరతు విధించింది. భవిష్యత్తులో టీవీకే ఎట్టి పరిస్థితుల్లోనూ మతతత్వ పార్టీలతో చేతులు కలపకూడదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ షరతుకు లోబడి ఉంటేనే.. తమ 5 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని హైకమాండ్ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత కీలకమైన 2 స్థానాలు కలిగిన విదుతలై చిరుతైగల్ కట్చి అధినేత తోల్ తిరుమావళవన్ తనదైన వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు. వచ్చే ఉపఎన్నికల్లో తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాన్ని తమకు కేటాయించాలని ఆయన షరతు పెట్టారు. తిరుమావళవన్ స్వయంగా తిరుచ్చి ఈస్ట్ నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ స్థానం ఇస్తేనే టీవీకేకు మద్దతుపై తుది సంతకం చేసే అవకాశం ఉంది. వామపక్షాలు కేబినెట్‌లో చేరకపోవడం వల్ల విజయ్ తన సొంత పార్టీ ఎమ్మెల్యేలకే ఎక్కువ మంత్రి పదవులు ఇచ్చుకునే అవకాశం ఉంటుంది. కానీ, తిరుమావళవన్ కోరుతున్న 'తిరుచ్చి ఈస్ట్' స్థానం విషయంలో విజయ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# మూసీ తొలిదశ పనులకు 7,055 కోట్లు

మొదటి తరువాయి

పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రజల భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజల ఆస్తులకు నష్టం లేకుండా ప్రాజెక్టును రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అలైన్‌మెంట్ మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. నదిలోని చెత్తను తొలగించి, రివర్ బెడ్ ప్రొఫైలింగ్‌ను ప్రభుత్వం చేపట్టనుంది. వరద నియంత్రణకు రిటైనింగ్ వాల్స్‌ను నిర్మించనున్నారు. మూసీ రెండు వైపులా రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణకు డీపీఆర్‌ను తయారీకి నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు వివరాలను నగరవ్యాప్తంగా ప్రచారం చేయాలని సబ్ కమిటీ ఆదేశించింది. బస్టాండ్లు, ప్రధాన రోడ్లు, థియేటర్లలో ప్రచార వీడియోలు ప్రదర్శించనున్నారు. 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించడం లక్ష్యంగా నిర్ణయించారు. డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక పర్యవేక్షణకు సహకారం తీసుకోనున్నారు. నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది.

# యాడారం లో వైభవంగా పెద్దమ్మ పండుగ..

## జానపద కళాకారులకు ముదిరాజ్ సంఘం ఘన సన్మానం



**కామారెడ్డి – మే 08 ( మహాప్రభ )**
కామారెడ్డి జిల్లా యాడారం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి పండుగ వేడుకలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కులదైవమైన పెద్దమ్మ తల్లికి గ్రామస్తులు బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు.

### మురిపించిన ఒగ్గు కథా ప్రదర్శన :



పండుగ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఒగ్గు కథా ప్రదర్శన భక్తులను, గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రాచీన జానపద కళారూపమైన ఒగ్గు కథ ద్వారా దేవతా మూర్తుల చరిత్రను, వీరగాథలను కళాకారులు తమదైన శైలిలో అద్భుతంగా వివరించారు. దరువులు, కంచు తాళాల మోతతో గ్రామం మారుమోగింది.

### కళాకారులకు నీరాజనం - ఘన సన్మానం:

తమ ప్రదర్శనతో గ్రామస్తులను మంత్రముగ్ధులను చేసిన ఒగ్గు కథా బృందాన్ని యాడారం గ్రామ ముదిరాజ్ సంఘం వారు ఘనంగా సన్మానించారు. కళలను, కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సంఘం వారు ఒగ్గు కథా కళాకారులు తీగల రాజేశం గౌడ్, గాజర్ల శ్రీనివాస్, గజ్జల మల్లేశం, కుంచం శ్రీనివాస్,నక్క తిరుపతి లను శాలువాలు కప్పి, పూలమాలలతో గౌరవించి జ్ఞాపికలను అందజేశారు.

### సంస్కృతిని కాపాడుకుందాం -- ముదిరాజ్ సంఘం



ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. "తరతరాలుగా వస్తున్న మన జానపద కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఒగ్గు కథ అనేది కేవలం వినోదం మాత్రమే కాదు, అది మన సంస్కృతికి నిదర్శనం. అటువంటి కళను నమ్ముకుని జీవిస్తున్న కళాకారులను మా గ్రామంలో సన్మానించుకోవడం గర్వకారణంగా ఉంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం వారు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను జయప్రదం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.











## ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా.

**మెదక్ జిల్లా –08మే (మహాప్రభ ).**
మెదక్ ప్రభుత్వ ఐటీఐలో 11న 'ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా' మెదక్, పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 11.05.2026 (సోమవారం) నాడు "ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా" నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ గుమ్మకొండ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.?ఈ మేళాలో మెదక్ జిల్లాతో పాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుండి పలు ప్రముఖ పరిశ్రమలు, కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. కావున మెదక్ పట్టణంలోని మరియు జిల్లావ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు, ఐటీఐ ఉత్తీర్ణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రాష్ట్ర స్థాయి అండర్ 19 పోటీలకు చాగల్లు విద్యార్థులు



**చాగల్లు (తూర్పు గోదావరి)08మే (మహాప్రభ ).**
మే నెల 5 వ తారీఖున జడ్.పి.హెచ్.స్ చాగల్లు లో జరిగిన జిల్లా హ్యాండ్ బాల్ ఎంపికలలో జడ్.పి.హెచ్.ఎస్ చాగల్లు విద్యార్థులు 15 మంది ఎంపికయ్యారని పిడి విజయలక్ష్మి తెలిపారు. ఈ ఎంపిక పట్ల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ వాసవి , గ్రామస్తులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు మే నెల తొమ్మిది, పది తేదీలలో సత్య సాయి జిల్లా కదిరిలో జరగనున్నాయని విజయలక్ష్మి తెలిపారు. టీము అందరూ కదిరికి బయలుదేరారు.

## రైతుల అభివృద్ధికి పశుసంరక్షణ కీలకం

**-అదనపు కలెక్టర్ నాగేశ్**



**నర్సాపూర్ మే 8 (మహాప్రభ)**
నర్సాపూర్ మండలం రాంచంద్రాపూర్ గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరంలో అదనపు కలెక్టర్ నాగేశ్ పాల్గొన్నారు. పశువుల ఆరోగ్యంతోనే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దూడలు, గొర్రెలకు నులిపురుగుల మందులు వేయించి, రైతులకు ఉచితంగా ఖనిజ మిశ్రమాన్ని పంపిణీ చేశారు. 99 రోజుల ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, పశుసంరక్షణ పై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# బదిలీ అభినందన మహోత్సవం

**దేవరకొండ మే 08 ( మహా ప్రభ)**
అపురూప సేవలు అందించి ఎల్ఐసి కీర్తి ప్రతిష్టలను పెంపొందించడంతోపాటు ఎల్ఐసి ఏజెంట్ల కార్యాలయ సిబ్బంది పట్ల అతను చూపించిన మంచితనం 10 కాలాలపాటు గుర్తుకుంటుందని దేవరకొండ పట్టణానికి చెందిన రాజకీయ నాయకులు మేధావులు వ్యాపారులు వివిధ సంఘాల నాయకులు పలువురు అన్నారు. దేవరకొండ ఎల్ఐసి లో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా గత రెండు సంవత్సరాలుగా పనిచేసే బదిలీపై వెళ్తున్న సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ అభినందన సభ శుక్రవారం ఎల్ఐసి కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ,చిత్రాల పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, లియాఫీ నాయకులు గాజుల రాజేష్, బుడిగ వెంకటయ్య ముదిరాజ్, ఎల్లయ్య రాములు హాజరు కాగా వివిధ పార్టీల నాయకులు ఎల్ఐసి ఏజెంట్లు సిబ్బంది బంధుమిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు మాట్లాడుతూ ఇంతటి




అభిమానాన్ని చూరగొన్న ఉద్యోగి ఈ రోజుల్లో అరుదుగా ఉంటున్నారని తెలిపారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా అందరినీ సమన్వయం చేసుకుంటూ అందరి అభివృద్ధి కోసం కృషిచేసి మంచి పేరును సంపాదించారని తెలిపారు. వెనుకబడ్డ ప్రాంతం దేవరకొండలో ఎల్ఐసి ఏజెంట్ల అభివృద్ధికి తాను ముందుండి నడిపించారని ఏజెంట్లు చెప్పగా కార్యాలయ సిబ్బంది సైతం తమతో సోదర భావంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించేందుకు కృషి చేశారని తెలిపారు. అటు ఉద్యోగంతో పాటు ప్రజల ఆధార అభిమానాలను చూరగొంటూ పేద ప్రజల కోసం సేవా సంస్థ ద్వారా చేసిన అనేక కార్యక్రమాలు ఈ ప్రాంత ప్రజలు మర్చిపోరని తెలిపారు. ఒక అంకితభావం క్రమశిక్షణ కలిగిన వ్యక్తి ఈ ప్రాంత ఎల్ఐసి నుండి బదిలీపై వెళ్లడం ఏజెంట్లతో పాటు నియోజకవర్గ ప్రజానీకానికి కూడా బాధ కలిగించినప్పటికీ ఉద్యోగులు బదిలీలు కొనసాగిస్తుండడం సహజమని పలువురు అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు సాలువల తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరూ ఆయన సేవలను కొనియాడుతూ జ్ఞాపికలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ నాయకులు ఎల్ఐసి సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## డ్రగ్స్ ర్యాగింగ్ సైబర్ నేరాలకు
# దూరంగా ఉండాలి







### -సీ పీ బి సుమతి హెచ్చరిక.

**గడ్డి అన్నారం 8 మే (మహాప్రభ)**
ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసులకు పూర్తి మద్దతు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలో ఉన్న 300కు పైగా హాస్టళ్లలో సుమారు 35 వేల మంది విద్యార్థులు నివసిస్తూ విద్యాభ్యాసం కొనసాగిస్తున్న నేపథ్యంలో, వారు ఎటువంటి తప్పుదోవ పట్టకుండా డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించేందుకు సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో లలిత నగర్ కాలనీలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బి. సుమతి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థులు చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలు, ర్యాగింగ్, సైబర్ నేరాలు వంటి వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళల భద్రత విషయంలో కమిషనరేట్ ఎల్లప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తోందని, మహిళలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా హాస్టళ్లలో ఫైర్ సేఫ్టీ, సీసీ కెమెరాలు, భద్రతా ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హాస్టల్ యాజమాన్యాలకు సూచించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మల్కాజ్గిరి కమిషనరేట్‌లో మహిళల భద్రతపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా దిల్‌సుఖ్‌నగర్ మరియు లలిత నగర్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న వీధి వ్యభిచారంపై చర్యలు తీసుకోవడం వల్ల మహిళలు, విద్యార్థులు, కాలనీవాసులకు ఉపశమనం లభించిందని తెలిపారు. గడ్డిఅన్నారం డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేపడుతున్న చర్యలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నాయని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ జోన్ డీసీపీ, ఎల్ బి నగర్ మరియు వనస్థలిపురం ఏసీపీలు, ఈగల్ టీం, ఫైర్ సేఫ్టీ టీం, జిహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, హాస్టల్ యాజమాన్య ప్రతినిధులు, వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### -జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.

**మెదక్ జిల్లా -08మే (మహాప్రభ )**
ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, శుక్రవారం మెదక్ మున్సిపల్ పరిధిలోని అవుసులపల్లి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం తూకం, పలు రికార్డులు,ట్యాబ్ ఎంట్రీ,లోడింగ్ ప్రక్రియను, తేమశాతాన్ని పరిశీలించారు. అకాల వర్షాలతో ధాన్యాన్ని కాపాడడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా



జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యాన్ని

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. లోడింగ్ ప్రక్రియను అతి త్వరగా చేపట్టాలని, లేబర్ ను, లారీలను అందుబాటులో ఉంచుకోవాలని, నిబంధనల మేరకు తేమ శాతం ఉండాలని, నిర్వాహకులకు సూచించారు. మిల్లర్లు ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను త్వరగా చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్., డిఎం సివిల్ సప్లై జగదీష్, కొనుగోలు సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## హత్నూరులో ఇందిరమ్మ ఇండ్ల
# పంపిణీపై రాజకీయ రగడ.. స్వల్ప ఉద్రిక్తత


**నర్సాపూర్ మే 8 (మహాప్రభ):**
హత్నూర మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమం రాజకీయ వివాదానికి దారితీసింది. గురువారం హత్నూరు రైతు వేదికలో అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్ల పంపిణీతో పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు.
అనంతరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ ప్రారంభించనున్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా పత్రాలు ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నిస్తూ ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుని స్వల్ప ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను శాంతింపజేశారు. ఇందిరమ్మ ఇండ్ల ధ్రువపత్రాల పంపిణీని వాయిదా వేయాలని కాంగ్రెస్ సర్పంచులు పట్టుబట్టారు. అనంతరం మండల పరిషత్ అధికారులు పంపిణీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.
దీనిపై ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా నిర్ణయించిన కార్యక్రమాన్ని అకస్మాత్తుగా ఎలా వాయిదా వేస్తారని అధికారులను ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.
మరోవైపు, కాంగ్రెస్ సర్పంచులు మాట్లాడుతూ లబ్ధిదారులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ప్రజల ఇళ్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యగా పటాన్‌చెరు డీఎస్పీ ఆధ్వర్యంలో జిన్నారం సీఐ, హత్నూర్ ఎస్ఐతో పాటు అదనపు పోలీసు బలగాలను మోహరించి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ డివిజన్ 08 ( మహా ప్రభ)**
దేవరకొండ మండలంలోని తెలుగుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దగ్గు చిన్న యాదయ్య గారి తల్లి దగ్గు పెద్దులమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని శుక్రవారం దగ్గు పెద్దలమ్మా స్వగృహంలో వారచిత్రపటానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం తిప్పర్తి రమేష్ రెడ్డి తల్లి అనసూయమ్మ అనారోగ్యంతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిప్పర్తి రుక్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామ్ దుర్గా రెడ్డికి ఘన సన్మానం




**దేవరకొండ మే 8( మహాప్రభ )**
దేవరకొండ మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డికి దేవరకొండ పట్టణ అధ్యక్షులు వస్కుల సుధాకర్, చిత్రం ప్రదీప్ ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో ఘనముగా సన్మానించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో అందరికీ అందుబాటులో ఉండి తన వంతుగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలియపరిచారు . మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ సహకరించి వారి వారి వీధులలోనికి వచ్చిన పనివారలకు సహకరించి పొడి చెత్త తడి చెత్తను సరైన విధానంలో బండిలో వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకూరిశివప్రసాద్. చిత్రం పీటర్. పొట్ట విజయ్. అంకురి దుర్గయ్య. హరిజనుల ఆపద్బంధు అంకురి దేవయ్య తదితరులు పాల్గొన్నారు

## సొంత ఇల్లు పేదవారి
# ఆత్మగౌరవానికి నిదర్శనం.

### - నేనావత్ బాలు నాయక్ శాసన సభ్యులు



**దేవరకొండ డివిజన్ 08 ( మహా ప్రభ)**
నియోజకవర్గంలోని చింతపల్లిమండల కేంద్రంలో ఎడారి అలివేలు యాదగిరి గారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సొంత ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి నిదర్శనమని, అర్హత కలిగిన ప్రతిపేదవాడికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయడమే తమ ప్రజాప్రభుత్వం లక్ష్యమని ఈ సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆనందాన్ని పంచుకున్నారు. గడియ గౌరారం గ్రామానికి చెందిన తగేళ్ళ వరలక్ష్మీ - శివకృష్ణ చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చికెన్ సెంటర్ ను ప్రారంభించి, చికెన్ సెంటర్ యజమాని కొప్పుల శ్రీను గౌడ్ - శ్రావణి ని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ మే 8 ( మహా ప్రభ)**
నియోజక వర్గం లోని చందంపేటమండలంలోని గన్నెర్లపల్లి గ్రామానికి చెందిన కొంద్రపల్లి బక్కమ్మ - వెంకటయ్యవివాహ




వేడుకల్లో భాగంగా శుక్రవారం దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, యువ నాయకులు ఎర్ర కృష్ణ జంబో తదితరులు పాల్గొన్నారు.

### రైతు వారోత్సవాల్లో శాస్త్రవేత్తలతో
# అవగాహన సదస్సు



**గన్నేరువరం, మే 8 ( మహా ప్రభ)**
మాదాపూర్ రైతు వేదికలో రైతు వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాదరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంలోని ముఖ్య అంశాలుగా క్షేత్ర మౌళిక సదుపాయాలు, జీవ ఆవాస అభివృద్ధి, నేల సంరక్షణ, మిశ్రమ పంటల సాగు, పంట మార్పిడి, సేంద్రియ ఎరువుల వినియోగం, కలుపు మరియు చీడపీడల యాజమాన్యం, నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. శాస్త్రవేత్తలు చెప్పిన విధంగా వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ సురేందర్ రెడ్డి, ఏఈఓ సాయికుమార్, పాలకేంద్రం అధ్యక్షుడు బండి తిరుపతి, మహిళా రైతులు, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించిన రైతు వారోత్సవం.

## ఇంటర్ బోర్డు విలీనంపై
# పునరాలోచన అవసరం

-రావుల తిరుమల్



**మంథని, మే 8 ( మహా ప్రభ)** : తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డును విద్యాశాఖలో విలీనం చేసే నిర్ణయంపై ప్రభుత్వం మరోసారి పునరాలోచించాలని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల తిరుమల్ కోరారు. ప్రత్యేకంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ బోర్డు వల్లే తెలుగు విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విలీనం వల్ల విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్లు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్ల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే రద్దు చేయడం తగదని, పాఠశాలల్లో కళాశాలలను విలీనం చేయడం అనేక సమస్యలకు దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ అంశంపై మేధావులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంటర్ బోర్డు విలీనంపై మరోసారి పునరాలోచన చేయాలని రావుల తిరుమల్ సూచించారు.

# బంద్‌ను వ్యతిరేకిస్తున్న బీజేపీ నేతలు



**కరీంనగర్, మే 8 ( మహా ప్రభ)**
కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన బంద్‌ను ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై చేసిన తీవ్ర వ్యాఖ్యలను సమర్థించేందుకే బిఆర్ఎస్ బంద్‌కు పిలుపునిచ్చిందని ఆయన విమర్శించారు. కౌశిక్ రెడ్డి ప్రభుత్వ అధికారిక క్యాంపు కార్యాలయాన్ని రాజకీయ వేదికగా మార్చుకొని అనవసర వ్యాఖ్యలు చేయడం తప్పని, అలాంటి వ్యాఖ్యలను సమర్థిస్తూ బంద్‌కు పిలుపునివ్వడం శోచనీయమని ప్రవీణ్ రావు అన్నారు. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, కరీంనగర్ ప్రజలు బంద్‌కు సహకరించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ బంద్‌ను ప్రజలు వ్యతిరేకించాలని బీజేపీ నేతలు పిలుపునిచ్చారు.

### బిజెపి--బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని
# టిఆర్ఎస్ విమర్శలు




**కరీంనగర్, మే 8 ( మహా ప్రభ)**
కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందాలతో కలిసి పనిచేశాయని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆరోపించారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన కోఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో కూడా ఈ రెండు పార్టీలు పరస్పరం సహకరించుకున్నాయని ఆయన తెలిపారు. కోట్ల రూపాయలు చేతులు మారిన విషయం బహిర్గతమైందని, ఇప్పుడు ప్రజల దృష్టిని మరల్చేందుకు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతి విమర్శలు సాధారణమని, కానీ వ్యక్తిగత దాడులు, భౌతిక దాడులకు రాజకీయాల్లో స్థానం లేదని హరిప్రసాద్ స్పష్టం చేశారు. కరీంనగర్‌లో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. కరీంనగర్‌లో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపి--బిఆర్ఎస్ కుమ్మకాయను టిఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది.

# బీఆర్ఎస్ పిలుపునిచ్చిన బంద్‌కు ఫార్వర్డ్ బ్లాక్ మద్దతు




**కరీంనగర్, మే 8 ( మహా ప్రభ)**
కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధికారిక క్యాంపు కార్యాలయంపై బీజేపీ చేసిన దాడిని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటన ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, పట్టణంలో శాంతి భద్రతలు దిగజారాయని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ పేర్కొన్నారు. బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన బంద్‌కు ఫార్వర్డ్ బ్లాక్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రేపు జరిగే బంద్‌లో పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని శేఖర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ బంద్‌కు ఫార్వర్డ్ బ్లాక్ మద్దతు ప్రకటించింది.

# తలసేమియా దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



**కరీంనగర్, మే 8 ( మహా ప్రభ)**
తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో మెగా రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. తలసేమియా బాధితులకు నిరంతరం రక్తం అవసరమవుతుండటంతో ఒకరి రక్తదానం మరొకరి ప్రాణదానం అనే నినాదంతో సుమారు నలభై మంది శ్రీనివాస మిత్రులు మరియు వారి స్నేహితులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి, ఇజ్జగిరి శ్రీనివాస్, పైడ శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, పడకంటి శ్రీనివాస్, గోనె శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సమాజంలో రక్తదానంపై మరింత అవగాహన కల్పించేందుకు మీడియా విస్తృత ప్రచారం చేయాలని సంస్థ ప్రతినిధులు కోరారు. తలసేమియా బాధితుల కోసం స్వచ్ఛంద రక్తదానం సమాజానికి ప్రేరణగా నిలిచింది.

# కరాటే సమ్మర్ క్యాంప్ ప్రారంభం




**దేవరకొండ మే 8 ( మహా ప్రభ)**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు శుక్రవారంఉదయం 11:30 నిమిషములకు కరాటే సమ్మర్ క్యాంప్ ని గౌరవనీయులు డి ఎస్.పి శ్రీనివాస రావు , అధ్యక్షుడు ఎన్ వి టి సభ్యులతో కలిసి ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి సమ్మర్ క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కరాటే ముఖ్యంగా ఆడపిల్లలకు ఎంతో అవసరమని తెలిపారు కరాటే అనేది జపాన్‌కు చెందిన ఒక ప్రాచీన, ప్రసిద్ధ యుద్ధ కళ 'కరాటే' అంటే జపనీస్ భాషలో "వట్టి చేతులు అని అర్థం, అంటే ఆయుధాలు లేకుండా కేవలం శరీర భాగాలను ఉపయోగించి చేసే ఆత్మరక్షణ విద్య. ఇది శారీరక దారుఢ్యంతో పాటు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, గౌరవం వంటి మానసిక విలువలను పెంపొందిస్తుంది అని అన్నారు. స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్ ,కె పంతుల నాయక్ , ప్రసన్న కుమార్, కరుణాకర్, జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు, బుడగ వెంకటేష్ , యాదగిరి, రాము ,జమీర్, శ్రీను కరాటే మాస్టర్ గోపి, మాస్టర్స్ లచ్చిరాం, లక్పతి, సోమ్లా, అభినయ్, విద్యార్థులు, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.
కరాటే సమ్మర్ క్యాంపుకు రావాలనుకున్నవారు సంప్రదించు నెంబర్ 9603174937 సమ్మర్ క్యాంపుకు కరాటే కిట్టు గౌరవనీయులు జి శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ నేలవలపల్లి పంపిణీ చేశారు . దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ నియామకం



**గన్నేరువరం, మే 8 ( మహా ప్రభ)**
తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ నియమితులైన సందర్భంగా గన్నేరువరం మండల మున్నూరుకాపు సంఘం నాయకులు హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షులు గంప వెంకన్న, పుల్లెల లక్ష్మణ్, గొల్లపల్లి రవి, బొడ్డు బాలయ్య, పుల్లెల రాము, పుల్లెల సాయి, పుల్లెల వేణు పాల్గొన్నారు. మున్నూరుకాపు సంఘం నాయకులు బొమ్మ శ్రీరామ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.


## గుండ్లపల్లి సర్పంచ్ మమత నర్సింహ యాదవ్ చేత రెండు వివాహాలకు ఆర్థిక సహాయం





**శివంపేట' మే 8 (మహాప్రభ):**
శివంపేట మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో ఈ రోజు జరిగిన రెండు వివాహ కార్యక్రమాలకు గ్రామ సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ యాదవ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఇందురి రాజు -- మంజుల దంపతుల కుమార్తె వివాహానికి రూ.5,000, అలాగే మాస్కూరి పద్మ, దివంగత మాస్కూరి బుగ్గరములు కుమార్తె భవాని వివాహానికి మరో రూ.5,000 చొప్పున మొత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య, బదారి శ్రీనివాస్ రెడ్డి, వంచ సత్యనారాయణ రెడ్డి, మాల సునీత, లక్మా రెడ్డి, ఉపసర్పంచ్ మాస్కూరి సత్యనారాయణ ముదిరాజ్, ఉప్పునూతుల సత్యానారాయణ, ఎండీ షేపి, బోలా సదా, దత్తాత్రేయ గౌడ్, మాస్కూరి పరుశు రాం, బోళ్ల మహేష్, బోలా స్వామి, మాస్కూరి కుమార్, విభూతి రాజు, మాస్కూరి ప్రేమ్‌దాస్, సత్తి విట్టల్ తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 15 న పారా రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలు



**విజయనగరం మే 8 ( మహా ప్రభ)**
పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 న కాకినాడలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్విమ్మింగ్ పూల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 8 వ జూనియర్, సబ్ జూనియర్ పారా స్విమ్మింగ్ పోటీలు జరుగనున్నాయని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.దయానంద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ .... ఈ పోటీలకు 2009 నుండి 2014 లోపు జన్మించినవారు మాత్రమే అర్హులని అన్నారు. ఈ పోటీల్లో స్త్రీ, పురుష విభాగాలకు సంబంధించి 50, 100, 200 మీటర్లు ఫ్రీ స్టైల్, 50, 100 మీటర్లు బ్యాక్ స్ట్రోక్, 50, 100 మీటర్లు బ్రెస్ట్ స్ట్రోక్, 50, 100 మీటర్లు బటర్ ఫ్లై, 200 మీటర్లు ఇండివిడ్యువల్ మెడ్లీ, మిక్స్ 4x100 మీటర్లు ఫ్రీ స్టైల్ రిలే, మిక్స్ 4x50 మీటర్లు మిడ్లీ రిలే పోటీలుంటాయని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని అన్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుండి అర్హత, ఆసక్తి ఉన్న పారా స్విమ్మింగ్ క్రీడాకారులు వెంటనే పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇతర వివరాలు కోసం 9849377577 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

# మహానాడు కమిటీలో.. డాక్టర్ పత్తి హిమబిందుకు చోటు

- రక్తదానం, మెడికల్ క్యాంపు నిర్వహణ కమిటీలో నియామకం



**గుంతకల్లు, మే 8 ( మహా ప్రభ)**
నెల్లూరు లో జరిగే మహానాడుకు పలు కమిటీలను నియమించారు. ఈ కమిటీల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా (అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలు) కు చెందిన టిడిపి నేతలకు చోటు దక్కింది. ఈ నేపథ్యంలో గుంతకల్లుకు చెందిన టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందుకు చోటు లభించింది. రక్తదానం, మెడికల్ క్యాంపు కమిటీలో ఈమెను నియమించారు. టిడిపి ఆవిర్భావం మొదలు ఇప్పటివరకు డాక్టర్. పత్తి హిమబిందు పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారు. అంతేకాకుండా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ చురుకైన పాత్ర వహిస్తున్నారు. ఇందుకుగాను ఇటీవలే ఈమెకు పార్టీ అధిష్టానం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించింది.

# బిజినెస్

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

**516 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్**



భారతీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 516 పాయింట్లు నష్టపోయింది. బ్యాంకింగ్, ఫైనాన్స్ సెక్టార్లలో భారీ అమ్మకాల ప్రభావం మార్కెట్‌పై పడింది. దీంతో మార్కెట్ నష్టాలు చవిచూసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 516.33 పాయింట్ల నష్టంతో 77,328.19 వద్ద ముగిసింది.ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 కూడా 150.50 పాయింట్ల నష్టంతో 24,176.15 వద్ద ముగిసింది. ఎస్బీఐ షేర్లు భారీగా పతనమయ్యాయి. ఏకంగా 6.74 శాతం వరకు ఎస్బీఐ షేర్లు నష్టపోయాయి. నాలుగో త్రైమాసిక ఫలితాలు.. అంచనాలకు అందకపోవడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. ఎస్బీఐ.. స్టాక్ మార్కెట్లో లిస్టైన దేశీయ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్. ఈ ఒక్క రోజే ఎస్బీఐ మార్కెట్ విలువ రూ.67,932 కోట్లు నష్టపోయింది. ఎస్బీఐతోపాటు హెచ్‌డీఎఫ్‌సీ షేర్లు 1.89 శాతం, యాక్సిస్ బ్యాంక్ షేర్లు 1.76 శాతం, బజాజ్ ఫైనాన్స్ షేర్లు 1.88 శాతం, శ్రీరామ్ ఫైనాన్స్ షేర్లు 1.24 శాతం నష్టపోయాయి. కోల్ ఇండియా, ఓఎన్‌జీసీ, అల్ట్రా టెక్ సిమెంట్ కంపెనీల షేర్లు కూడా భారీగా పతనమయ్యాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్తితులు మళ్లీ పెరిగిన సంగతి తెలిసిందే. అమెరికా--ఇరాన్ మధ్య దాడులు మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపాయి. దీంతో అంతర్జాతీయంగా అనేక మార్కెట్లు నష్టాలు చవిచూశాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 94.47 వద్ద ముగిసింది.

### వరుసగా 2వ రోజు కూడా

## పెరిగిన బంగారం ధరలు..

**ప్రధాన నగరాల్లో శుక్రవారం రేట్లు ఇవే!**

భారత మార్కెట్‌లో పసిడి ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,53,010లు ధర పలుకుతుండగా, 22 క్యారెట్ల ధర రూ. 1,40,260 వద్ద కొనసాగుతోంది. వెండి ధరలు కూడా అదే బాటలో పయనిస్తూ కిలోకు రూ. 2,74,900 వద్ద స్థిరంగా ఉన్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో గత రెండు మూడు రోజులుగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. చెన్నైలో మాత్రం బంగారం ధరలు దేశంలోనే గరిష్టంగా (రూ. 1,53,840) నమోదవుతున్నాయి. అంతర్జాతీయ పరిణామాలు, రూపాయి విలువలో మార్పుల కారణంగానే ఈ ధరల వ్యత్యాసం కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయినప్పటికీ పసిడి ప్రియులకు ఇది మంచి కొనుగోలు సమయమని చెప్పవచ్చు. దేశంలోని ప్రధాన నగరాలు పట్టణాల్లో శుక్రవారం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం..



భారతదేశంలో శుక్రవారం 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ1,53,010లకు పడిపోయింది. అదే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.1,40,260లకు చేరింది. వెండి సైతం బంగారం బాటలోనే పయనిస్తోంది. వెండి ధర గ్రాముకు రూ. 274.90లు ఉండగా, భారత మార్కెట్‌లో కిలో వెండి ధర రూ. 2,74,900ల వద్ద కొనసాగుతోంది. దేశంలోని ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి.
చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,840, 22 క్యారెట్ల ధర రూ.1,41,020 ఉంది. వెండి కిలో ధర రూ.2,74,900 లుగా ఉంది.

## ఫోన్ ధరలకు కళ్లెం.. క్వాల్‌కామ్ నయా చిప్‌సెట్లు

**న్యూఢిల్లీ,**
టెక్నాలజీ దిగ్గజం క్వాల్‌కామ్.. మధ్య శ్రేణి ప్రీమియం, దిగువ శ్రేణిలో మొబైల్ ఫోన్ల కోసం కొత్త తరం చిప్‌సెట్లను తీసుకొచ్చింది. పెరుగుతున్న ఫోన్ల ధరలపై ఆందోళనల నేపథ్యంలో ఈ నయా చిప్‌లు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. కాగా, స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 5, స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 5 చిప్‌సెట్లు.. బ్యాటరీ లైఫ్‌ను పెంచుతాయని, మొబైల్ పనితీరును మెరుగుపరుస్తాయని, అడ్వాన్స్ కనెక్టివిటీకి మద్దతిస్తాయని క్వాల్‌కామ్ టెక్నాలజీస్ సీనియర్ ఉపాధ్యక్షుడు క్రిస్ పాట్రిక్ తెలిపారు. 'చిప్‌ల సరఫరా పరిమితమైంది.డివైజ్‌ల విలువ పెరిగిపోతున్నది. ఈ తరుణంలో యూజర్ల అవసరాలకు తగ్గట్టుగా అందుబాటు ధరల్లో ఏఐ వినియోగానికి సరిపడే





చిప్‌సెట్లను మొబైల్ తయారీ కంపెనీల కోసం ఆవిష్కరించాం' అని ఈ సందర్భంగా తెలిపారు. కెమెరా, గేమింగ్ ఎక్స్‌పీరియన్స్ మొదలగునవి బాగుంటాయన్నారు. మొత్తానికి చైనా స్మార్ట్‌ఫోన్ల తయారీదారులు ఒప్పో, రియల్‌మీ, షియామీ తదితర సంస్థలతో క్వాల్‌కామ్ ఒప్పందాలు కుదుర్చుకున్న నేపథ్యంలో ఈ ఆధునిక చిప్‌లతో కొత్త మాడళ్ల రేట్లు తగ్గొచ్చు అంటున్నారు.

# స్పోర్ట్స్

## టీ20 జట్టులో భారీ మార్పులు..

**-సూర్య స్థానంలో శ్రేయాస్‌కు పగ్గాలు !**







**ముంబై:**
టీమిండియా టీ20 జట్టులో భారీ మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇండియాకు 2026 టీ20 వరల్డ్‌కప్‌ను సూర్యకుమార్ అందించిన విషయం తెలిసిందే. అయితే అతన్ని సారథ్యం నుంచి తప్పించాలని బీసీసీఐ(దీజజ×) వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ .. కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. టీమిండియా టీ20 కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్‌కు ఛాన్స్ ఇవ్వాలని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. ఈ యేటి ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్ ఇరగదీస్తున్నాడు. రాబోయే సిరీస్‌ల్లో కెప్టెన్సీతో పాటు యువ ఆటగాళ్లకు కూడా అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తున్నది.ఐర్లాండ్, ఇంగ్లండ్ టూర్లకు వెళ్లే జట్టుల్లో యువతకు చోటు దక్కే ఛాన్సు ఉన్నది. ఇటీవల సూర్యకుమార్ యాదవ్ తన బ్యాట్‌కు పెద్దగా పనిచెప్పడం లేదు. సూర్య రాణించలేకపోతున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్ కూడా సూర్య విషయంలో సహనాన్ని కోల్పోయినట్లు తెలుస్తోంది. ఫామ్‌లో లేని సూర్య స్థానంలో శ్రేయాస్‌ను కెప్టెన్‌గా దించాలని భావిస్తున్నారు. మరీ పేలవంగా ఆడుతున్న సూర్య టీమిండియా బృందంలో చోటు దక్కించుకుంటాడా అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. నిజానికి టీ20ల్లో సూర్యకు మంచి రికార్డు ఉన్నది. కానీ ఇటీవల అతని ఫామ్ సరిగాలేదు. ఐపీఎల్ లో ఈసారి అతను ముంబై ఇండియన్స్ తరపున 10 మ్యాచుల్లో కేవలం 195 రన్స్ మాత్రమే చేశాడు. అయితే చేతిమడిమ సమస్యతో సూర్య బాధపడుతున్నాడని, అయినా నొప్పితోనే ఆడుతున్నాడని ఓ నివేదిక ద్వారా తెలిసింది. ఇక శ్రేయాస్ అయ్యర్ ఈ ఐపీఎల్ సీజన్‌లో 9 మ్యాచుల్లో 333 రన్స్ చేశాడు. అయితే రోహిత్ శర్మ కెప్టెన్‌గా రిటైర్మెంట్ అయిన తర్వాత సూర్యకుమార్ ఇప్పటి వరకు ఒక్క టీ20 సిరీస్‌ను కూడా కోల్పోలేదు. ఇక అయ్యర్ గత రెండేళ్ల నుంచి ఒక్క అంతర్జాతీయ టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. 2023 డిసెంబర్‌లో చివరిసారి అతను ఇండియా తరపున ఆడాడు.

## హనీ ట్రాప్ జరగొచ్చు.. ఐపీఎల్ ప్లేయర్లకు బీసీసీఐ హెచ్చరిక

**ముంబై**
ఐపీఎల్ క్రికెటర్లకు బీసీసీఐ వార్నింగ్ ఇచ్చింది. 10 ఫ్రాంచైజీలకు అధికారిక సమాచారాన్ని చేరవేసింది. 2026 సీజన్‌లో హనీట్రాప్ జరిగే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఓ లేఖలో అనుమానాలు వ్యక్తం చేశారు. టీ20 లీగ్‌లో పాల్గొంటున్న ఆటగాళ్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన తన కమ్యూనికేషన్‌లో పేర్కొన్నారు. ప్లేయర్ల హోటల్ రూమ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ తెలిపింది. ఆటగాళ్లు ఏదైనా ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఏడు పేజీలతో కూడిన మార్గదర్శకాల లేఖను అన్ని ఫ్రాంచైజీలకు సైకియా అందజేసినట్లు తెలుస్తోంది.ఆటగాళ్లు, సిబ్బందిపై నిఘా పెట్టేందుకు ఓ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. బీసీసీఐ, ఐపీఎల్ ఆపరేషన్స్ టీమ్ సభ్యులు అందులో ఉంటారు. హోటల్ రూమ్స్‌లో ఈ బృందాలు చెకింగ్ చేస్తాయి. అనుమతి లేని వ్యక్తులు ఎవరు ఉన్నా.. సదురు ప్లేయర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే ఆటగాళ్లను సస్పెండ్ చేసే అవకాశాలు ఉన్నాయి. అతిథులు ఎవరు వస్తున్నారు, హోటళ్ల వద్ద ఎలాంటి పరిస్థితి ఉందన్న అంశంపై టీమ్ మేనేజర్లు రికార్డులు సమర్పించాల్సి ఉంటుంది. ఐపీఎల్ జట్టు సభ్యుల గదుల్లోకి ఇతరులను అనుమతించబోము అని సైకియా చాలా క్లియర్‌గా ఆ మార్గదర్శకాల్లో చెప్పారు. హోటల్ రూమ్ నుంచి వెళ్లాలనుకునే ఆటగాళ్లు సెక్యూర్టీ లైజియన్ ఆఫీసర్ లేదా టీమ్ ఇంటిగ్రిటీ ఆఫీసర్‌కు ముందుగా చెప్పి వెళ్లాలన్న నిబంధన పెట్టారు. హోటల్ పరిసరాల్లో తిరగాలనుకున్నా.. టీమ్ మేనేజర్ అనుమతి అవసరమని మార్గదర్శకాల్లో వెల్లడించారు. ఐపీఎల్‌కు చెందిన అవినీతి నిరోధక, సెక్యూర్టీ యూనిట్.. ఆటగాళ్ల ప్రవర్తనపై ఆందోళన వ్యక్తం చేసింది. డగౌట్లు, బస్సులు, హోటళ్ల వద్ద ప్లేయర్లు కాకుండా ఆటతో సంబంధం లేని వ్యక్తులు సంచరిస్తున్నట్లు ఏసీఎస్‌యూ తన నివేదికలో పేర్కొన్నది. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ ఆటగాళ్లకు ఆదేశాలు జారీ చేసినట్లు అర్థమవుతోంది. ఏసీఎస్‌యూ దీనిపై నివేదికను బీసీసీఐకి అందజేసినట్లు ఐపీఎల్ చైర్మెన్ అరుణ్ దుమాల్ కన్ఫర్మ్ చేశారు.




## విమానంలో ఈ-సిగరెట్ తాగిన యజువేంద్ర చాహల్.. వీడియో



**న్యూఢిల్లీ:**
ఐపీఎల్ క్రికెటర్లు పదేపదే తప్పు చేస్తున్నారు. పంజాబ్ కింగ్స్ స్పిన్నర్ యజువేంద్ర చాహల్ తాజాగా విమానంలో ఈ-సిగరేట్ తాగాడు. ఆ ఘటనకు చెందిన వీడియో ఒకటి వైరల్ అవుతున్నది. పంజాబ్ ప్లేయర్ హర్షదీప్ సింగ్ వ్లోగ్‌లో ఆ వీడియో ఉన్నట్లు తెలిసింది. ఐపీఎల్‌లో ఆడేందుకు అహ్మదాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న సమయంలో.. చాహల్ వేపింగ్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఈ ఘటనకు చెందిన ఒరిజినల్ వీడియోను వ్లాగ్ నుంచి తీసివేసినట్లు తెలుస్తోంది.యజువేంద్ర చాహల్ ధూమపానం చేస్తున్న వీడియో క్షణాల్లో వైరల్ అయ్యింది. దీంతో అతని ప్రవర్తనపై విమర్శలు వస్తున్నాయి. విమానంలో సిగరెట్ తాగి అందరి ప్రాణాలకు ముప్పు తెచ్చాడని కొందరన్నారు. ఇండిగో అధికారిక మార్గదర్శకాల ప్రకారం ఈ-సిగరెట్లు కానీ, వేపింగ్ కానీ అనుమతి లేదు. క్యాబిన్ బ్యాగేజీ లేదా చెకిన్ లాగేజీల్లో కూడా ఆ పరికరాలను ఉండనివ్వరు. విమానాల్లో వాటిని ప్రమాదకర వస్తువులుగా పరిగణిస్తారు. ఇటీవల డ్రెస్సింగ్ రూమ్‌లో ఆర్ఆర్ కెప్టెన్ రియాన్ పరాగ్ కూడా ధూమపానం చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రవర్తనా నియమావళి కింద పరాగ్‌కు ఫైన్ వేశారు.

# చరిత్రను ప్రశ్నిస్తున్న సంజయ్ దత్.. 'ఆఖ్రీ సవాల్' ట్రైలర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటించిన 'ఆఖ్రీ సవాల్' మూవీ ట్రైలర్ తాజాగా విడుదలైంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ అభిజీత్ మోహన్ వారంగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, భారతదేశ చరిత్రలోని వివాదాస్పదా అంశాలపై రాబోతున్నట్లు తెలుస్తుంది.ఈ ట్రైలర్ చూస్తుంటే.. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆరోపణలు, బాబ్రీ మసీదు కూల్చివేత, మరియు దేశంలో విధించిన ఎమర్జెన్సీ వంటి కీలక చారిత్రక ఘట్టాలను ఈ సినిమాలో ప్రశ్నించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ప్రొఫెసర్ గోపాల్ నడ్కర్ణిగా సంజయ్ దత్ చాలా గంభీరమైన పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో అమిత్ సాధ్, సమీరా రెడ్డి, నీతూ చంద్ర మరియు త్రిధా చౌదరి కీలక పాత్రల్లో నటించారు. చాలా కాలం తర్వాత సమీరా రెడ్డి ఈ సినిమాతో వెండితెరకు రీ-ఎంట్రీ ఇస్తుండటం విశేషం. అంతేకాకుండా, ఈ సినిమా వినికిడి లోపం ఉన్న వారి కోసం 'ఇండియన్ సైన్ లాంగ్వేజ్' సపోర్ట్‌తో విడుదల కాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఈ చిత్రం మే 15న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.








# హాలీవుడ్‌లో సర్వైవల్ థ్రిల్లర్

ప్రస్తుతం తెలుగులో మహేష్‌బాబు సరసన 'వారణాసి' చిత్రంలో నటిస్తున్నది గ్లోబల్ స్టార్ ప్రియాంకచోప్రా. మరోవైపు హాలీవుడ్ సినిమాలపై కూడా ఈ భామ దృష్టి పెడుతున్నది. ఇటీవలే ది బ్లఫ్, సిటాడెల్ సీజన్-2 వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకుల్ని పలకరించిన ఈ భామ హాలీవుడ్‌లో మరో భారీ ప్రాజెక్ట్‌కు అంగీకరించింది.'రీసెట్' అనే టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రంలో హాలీవుడ్ అగ్ర నటుడు ఓర్లాండోబ్లూమ్ కథానాయకుడిగా నటిస్తున్నారు. ఫేమ్‌మాట్ దర్శకత్వంలో సర్వైవల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. విశేషమేమిటంటే..హీరో ఓర్లాండోబ్లూమ్‌తో కలిసి ప్రియాంక చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. ఓ దట్టమైన అరణ్యంలో చిక్కుకున్న మహిళను ఓ అపరిచితుడు ఎలా రక్షించాడన్నదే ఈ చిత్ర కథాంశమని, ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుందని చెబుతున్నారు. గతంతో తాను నటించిన 'ది బ్లఫ్' సినిమాను కూడా ప్రియాంకచోప్రానే ప్రొడ్యూస్ చేసింది. ఇలా హాలీవుడ్‌లో నటనతో పాటు నిర్మాతగా సత్తా చాటుతున్నదీ భామ.



# అషురెడ్డి నిశ్చితార్థం?

## - వైరల్‌గా మారిన ఫొటోలు



ఇటీవల వార్తల్లో నిలిచిన బిగ్ బాస్ ఫేమ్, సోషల్ మీడియా సెన్సేషన్ అషురెడ్డి తన నిశ్చితార్థానికి సంబంధించిన ఫొటోలను షేర్ చేయడంతో టాలీవుడ్ సర్కిల్స్‌లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక మిస్టరీ మ్యాన్ చేతిని పట్టుకుని, వేలికి ఉన్న నిశ్చితార్థపు ఉంగరాన్ని చూపిస్తూ బ్లాక్ అండ్ వైట్ థీమ్‌లో ఉన్న కొన్ని ఆసక్తికరమైన ఫొటోలను ఆమె పోస్ట్ చేయగా, అవి కాస్తా నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అయితే ఈ ఫొటోల్లో వరుడి ముఖం కనిపించకుండా కేవలం అతని చేతులు మాత్రమే కనిపించేలా జాగ్రత్త పడటంతో, ఆ వ్యక్తి ఎవరై ఉంటారనే ఉత్కంఠ నెటిజన్లలో నెలకొంది.మరోవైపు గతంలో కూడా అషురెడ్డి ఇలాంటి ప్రాంక్ వీడియోలు, ఫొటోషూట్లు ప్రమోషన్ల కోసం చేసిన సందర్భాలు ఉండటంతో, ఇది నిజంగానే నిశ్చితార్థమా లేక ఏదైనా టీవీ షో లేదా వెబ్ సిరీస్ ప్రమోషన్ స్టంటా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు అషురెడ్డి ఈ విషయంపై అధికారికంగా ఎటువంటి వివరణ ఇవ్వనప్పటికీ, ఈ మిస్టరీ పోస్ట్‌తో ఆమె మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది.



# త్రిష- విజయ్‌ల పెళ్లి అంటూ..వార్తలు చక్కర్లు

త్రిష కృష్ణన్. ప్రస్తుతం తమిళ్ ఇండస్ట్రీలోనే కాదు తెలుగు ఇండస్ట్రీలో కూడా ఈ పేరు మార్మోగిపోతోంది. ఒకప్పుడు సినిమాల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న త్రిష.. ఇప్పుడు దళపతి విజయ్ తో ప్రేమాయణం నడిపిస్తోంది అనే వార్తల వలన గుర్తింపు తెచ్చుకొంటోంది. విజయ్ ఎన్నికల్లో గెలవడానికి ప్రధాన కారణం త్రిష అనే చెప్పుకొస్తోన్నారు. త్రిష కోసం విజయ్.. తన భార్య సంగీతకు విడాకులు ఇవ్వనున్నాడు. ఈ విషయాన్ని సంగీతనే అధికారికంగా తెలిపింది. ఎలక్షన్స్ ముందు విజయ్ - త్రిష రిలేషన్ ని తప్పు అన్నవాళ్ళే గెలిచాకా ఈ జంట పెళ్ళి చేసుకోవాలని కోరుకోవడం గమనార్హం. రికార్డ్ విజయాన్ని అందుకున్న విజయ్.. త్వరలోనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నాడు. ఇక దాని తరువాత త్రిషను ఆయన రెండో పెళ్ళి చేసుకుంటున్నాడని కోలీవుడ్ మీడియాలో కథనాలు వెల్లువెత్తుతున్నాయి. అధికారికంగా సంగీతతో విడాకులు తీసుకున్నాకా.. విజయ్, త్రిష మెడలో తాళి కట్టనున్నాడట. 999 లో విజయ్, సంగీతను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు. ఇక త్రిష, విజయ్ జీవితంలోకి వచ్చాకా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. చాలాకాలంగా సంగీత, విజయ్ కి దూరంగా పిల్లలతో కలిసి ఉంటుంది. ఇక ఎన్నికల ముందు సంగీత.. తన భర్త నుంచి విడాకులు కావాలని కేసు వేయడం సంచలనంగా మారింది. తన భర్తకు వేరే నటితో ఎఫైర్ ఉందని, అందుకే అతని నుంచి విడాకులు కోరుకుంటున్నట్లు ఆమె తెలిపింది. ప్రస్తుతం విజయ్ - సంగీత విడాకుల కేసు ఫ్యామిలీ కోర్టులో ఉంది. అతి త్వరలోనే వీరి విడాకులు మంజూరు కానున్నాయని, ఆ తరువాత విజయ్- త్రిష పెళ్ళి చేసుకోబోతున్నారని అంటున్నారు.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com